క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న జంకె వెంకటరెడ్డి

మార్కాపురం: మండలంలోని వేములకోట గ్రామానికి చెందిన జంకె చిన్నవెంకటేశ్వరరెడ్డికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన లక్ష రూపాయల చెక్కును వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి మంగళవారం తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ కింద అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మంచి ప్రవర్తనతో విద్యను అభ్యసించాలి

గిద్దలూరు రూరల్: విద్యార్థులు మంచి ప్రవర్తనతో విద్యను అభ్యసించాలని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.దేవేంద్రారెడ్డి అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా పీఆర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు బోధించే విద్యను శ్రద్ధగా వింటూ ఉజ్వల భవిష్యత్తు సాధించాలన్నారు. పాఠశాలలో శుభ్రత పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. న్యాయవాదులు పిచ్చయ్య యాదవ్, ఫాజిల్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

60 మందికి కంటి శుక్లాల సమస్య

పుల్లలచెరువు: మండలంలోని ముటుకుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గత నెలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించి కంటి పరీక్షలు చేసినట్లు డాక్టర్ శంకర్‌నాయక్ తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ రోజు మొత్తం 150 మందికి కంటి పరీక్షలు చేయగా 60 మందికి శుక్లాల సమస్య గుర్తించామని, వారిని ఆపరేషన్ కోసం మంగళవారం కాకానిలోని శంకర వైద్యశాలకు పంపామని చెప్పారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా ఆపరేషన్ నిర్వహించి ఉచితంగా ఆద్దాలు, మందులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. డాక్టర్ నరేష్, వైద్య సిబ్బంది గురుస్వామి పాల్గొన్నారు.

దివ్యాంగుల పాఠశాలకు టీవీ బహూకరణ



టీవీ బహూకరిస్తున్న డాక్టర్ సీతారామిరెడ్డి

మార్కాపురం: పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలోని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పాఠశాలకు స్థానిక దివిజ హాస్పిటల్ డైరెక్టర్ ఎం.చెన్నారెడ్డి, ప్రముఖ వైద్యుడు డాక్టర్ సీతారామిరెడ్డి మంగళవారం ఎల్ఈడీ టీవీ బహూకరించారు. మానసికంగా విద్యార్థులు కోలుకోవాలనే ఉద్దేశంతో టీవీ బహూకరించినట్లు దాతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్‌కే బాను, చైర్మన్ కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చినారికట్లలో సహకార వారోత్సవాలు



చినారికట్లలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సొసైటీ చైర్మన్

కొనకనమిట్ల: మండలంలోని చినారికట్లలో సొసైటీ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం 70వ అఖిల భారత సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వారోత్సవాల కార్యక్రమానికి సొసైటీ చైర్మన్ ఉడుముల కాశిరెడ్డి అధ్యక్షత వహించి సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వడంతోపాటు చినారికట్లలో రూ.40 లక్షలతో గోడౌన్ నిర్మాణం చేపట్టామన్నారు. సొసైటీ ద్వారా పెట్రోల్ బంకు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు గోవిందమ్మ, లక్ష్మీరెడ్డి, సర్పంచ్ గోసుల అనురాధ వెలుగొండయ్య, ఎంపీటీసీ ఉడుముల ధనలక్ష్మి బంగారురెడ్డి, సీఈఓలు మస్తాన్, నరేష్, రమణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నేడు ఏలూరులో ఇసుక వేలం

పొదిలి రూరల్: మండలంలోని ఏలూరు పంచాయతీలోని సచివాలయంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ఇసుక వేలం వేస్తున్నట్లు తహసీల్దార్ సీహెచ్ అశోక్‌కుమార్ రెడ్డి తెలిపారు. గతంలో సీజ్ చేసిన 180 టన్నుల ఇసుకను బహిరంగంగా ఎస్సై వెంకటసైదులు, సర్పంచ్, గ్రామ పెద్దల సమక్షంలో వేలం వేస్తామని స్పష్టం చేశారు. ఆసక్తి ఉన్న వారు వేలంలో పాల్గొనాలని సూచించారు.

వాస్తవాలు తెలుసుకోండి.. ఆశీర్వదించండి

● ప్రజలకు మాజీ ఎమ్మెల్యే ఉడుముల విజ్ఞప్తి



చినమనగుండంలో జెండా ఆవిష్కరిస్తున్న ఉడుముల



వై.పాలెంలో వైఎస్సార్ సీపీ నాయకుల పల్లెనిద్ర



అభివృద్ధి బోర్డులు ప్రారంభిస్తున్న కౌన్సిలర్ జ్యోతి శివారెడ్డి

కొనకనమిట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు వాస్తవాలు తెలుసుకుని మళ్లీ ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం మండలం చినమనగుండంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నోడల్ అధికారి జనార్దన్, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, సర్పంచ్ వెంకట మురళీ మోహన్, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మార్కాపురం టౌన్: రాష్ట్ర ప్రజలకు మరోసారి మంచి చేసేందుకే అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని పూలసుబ్బయ్య కాలనీలోని వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కమిషనర్ గిరికుమార్, జేసీఎస్ కన్వీనర్ పత్తి రవిచంద్ర పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: ప్రజలకు చేసిన మేలు గురించి వివరిస్తూ వారికి చేరువయ్యేందుకే వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మార్కాపురం ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి అన్నారు. మండలంలోని కొండేపల్లి గ్రామంలో ఆమె మాట్లాడారు. ఎంపీటీసీ మల్లారెడ్డి, సర్పంచ్ కుందురు బాలమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ పి.శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ సత్యనారాయణయాదవ్, ఈఓఆర్డీ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని 3వ సచివాలయం పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఎంపీపీ గుమ్మా పద్మజ, సర్పంచ్ చిత్తూరి హారిక, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మజీద్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దర్శనం నాగయ్య, గుమ్మా యల్లేష్, చంద్రకాంత్ నాయక్, పల్లా మల్లికార్జున, లాలునాయక్, దూదేకుల రసూల్, బొగ్గరపు రమేష్, వార్డు సభ్యులు ఆవులయ్య, మండల సచివాలయాల కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి పాల్గొన్నారు.

దర్శి: రాష్ట్రంలో ఉన్న పేదలందరికీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక వరం అని కౌన్సిలర్ జ్యోతి శివారెడ్డి అన్నారు. స్థాక మూడో వార్డు సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమం జేసీఎస్ పట్టణ కన్వీనర్ ఎదురు కోటిరెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగింది. కౌన్సిలర్‌లు మేడం మోహన్‌రెడ్డి, తుళ్లూరి బాబూరావు, జగన్నాథం మోహన్‌బాబు, పట్టణ అధ్యక్షులు హరీష్, మజ్జువలి, సచివాలయం కన్వీనర్‌లు కిక్కురు రమణారెడ్డి, గోను నారాయణరెడ్డి, బండి మల్లికార్జున్‌రెడ్డి, యేరువ బసిరెడ్డి పాల్గొన్నారు.

ముండ్లమూరు: ప్రతి పేదవాడికి గ్రామాల్లో జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే అండగా నిలుస్తున్నాయని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని పెదల్లగల్లు ఎస్సీ కాలనీలో మంగళవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం జరిగింది. ప్రధాన వీధిలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ జగనమాల నాగేంద్రం, ఎంపీటీసీ గుణపాటి వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు భిక్షాలురెడ్డి, శివయ్య, డగ్లస్, పిచ్చయ్య పాల్గొన్నారు.

దొనకొండ: పల్లెలు ప్రగతికి పట్టు కొమ్మలని, గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీటీసీ మురికిపూడి సుధాకర్ తెలిపారు. మండలంలోని గంగదేవిపల్లిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్న కార్యక్రమం ఎంఎల్ఓ బర్దన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల సచివాలయ కన్వీనర్ గుంటు పోలయ్య, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్ హాజరై మాట్లాడారు. అనంతరం నా నమ్మకం నువ్వే జగనన్న బోర్డును ఆవిష్కరించారు. ర్యాలీగా బయల్దేరి వైఎస్ఆర్ విగ్రహం వద్ద జెండాను ఆవిష్కరించారు.

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్ అన్నారు. మంగళవారం యర్రగొండపాలెంలోని సచివాలయం-3 పరిధిలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తొలుత సచివాలయం పరిధిలో లబ్ధి పొందిన సంక్షేమ పథకాల డిస్‌ప్లేని నాయకులు ప్రారంభించారు. అనంతరం ఆసిఫ్ నగర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించి గడప గడపకు తిరిగి సీఎం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, సచివాలయాల మండల కన్వీనర్ ఎస్.జబీవుల్లా, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, రైతు సంఘ నాయకుడు వై.వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీవో నాగేశ్వరప్రసాద్, ఈవోపీఆర్డీ రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.

పెద్దారవీడు: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతోందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలో పుచ్చకాయలపల్లిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం మంగళవారం సాయంత్రం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, సర్పంచ్ వజ్రాల రామలక్ష్మమ్మ, మండల సచివాలయ కన్వీనర్ ఏర్వ వెంకటేశ్వరరెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్లు మారంరెడ్డి కృష్ణారెడ్డి, పంది గురవయ్య, మారంరెడ్డి రామస్వామిరెడ్డి, పార్టీ నాయకులు ఆదిరెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య అన్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అర్బన్ కాలనీ సచివాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిషనర్ వై.రామకృష్ణయ్య, వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ, సచివాలయం కన్వీనర్ ఈశ్వర్‌నాయుడు, వైఎస్సార్ సీపీ నాయకులు నాసరి శ్రీనివాసులు, కో ఆప్షన్ సభ్యుడు షేక్ మస్తాన్‌వలి పాల్గొన్నారు.

రాచర్ల: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ అన్నారు. మండలంలోని అనుములపల్లె సచివాలయం పరిధిలో మా నమ్మకం నువ్వే జగన్.. కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం నిర్వహించారు. అనంతరం సంక్షేమ పథకాలు లబ్ధిపొందిన లబ్ధిదారుల జాబితాను ఆవిష్కరించారు. అనుములపల్లె, గౌతవరం సర్పంచులు రమేష్, లక్ష్మీదేవి, ఎంపీటీసీ యేలం రాజ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు పగడాల దేవి, శ్రీరంగం, వైస్ ఎంపీపీ చిట్టెం ఎలీశమ్మ, వైఎస్సార్ సీపీ మండల సీనియర్ నాయకుడు సూర పాండురంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: ప్రతి గడపకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో ప్రతి ఇంటిపై వైఎస్సార్ జెండా ఎగురవేయాలని మండల పార్టీ అధ్యక్షుడు బీవీ సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని చాపలమడుగు సచివాలయం పరిధిలో నోడల్ అధికారి శరత్‌బాబు ఆధ్వర్యంలో సర్పంచ్ సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ బుక్‌లెట్ పంపిణీ చేసి అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ లాజర్, నాయుడుపాలెం సర్పంచ్ కోటిరెడ్డి, ఎంపీటీసీలు రాములు, గాలిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ డైరెక్టర్ రఘు, సచివాలయ కన్వీనర్ రవి, ఏఎల్ఓ వాసు, పార్టీ నాయకులు గంగరాజు, శ్రీనివాసరెడ్డి, బోర్రారెడ్డి, యోగిరెడ్డి, వెంకటేశ్వర్లు, రవణారెడ్డి, అంజనేయులు పాల్గొన్నారు.

బేస్తవారిపేట: మండలంలోని జఢ్చర్ల గ్రామ సచివాలయంలో మంగళవారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం ఆవరణలో పార్టీ పతాకాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొండా రఘునాథరెడ్డి, సర్పంచి పోతుల వెంకటకృష్ణారెడ్డి, నాయకులు, సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం



తాళ్లూరు: నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ



కంభం ఉత్తమ టీచర్‌ను సన్మానిస్తున్న ఎంఈఓ, పీఏసీ చైర్మన్

తర్లుపాడు: మండలంలోని లింగారెడ్డి కాలనీలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత షేక్ మౌలాలి ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. అన్ని పాఠశాలల్లో వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

పొదిలి: స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. సంస్థ చైర్మన్ మువ్వల పార్థసారథి, కన్వీనర్ యల్లమందారెడ్డి, అధ్యక్షుడు కల్లం సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు బండి అశోక్, హెచ్‌ఎం ఎస్‌వీఎస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు. పొదిలి తాలూకా ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక భవిత కేంద్రంలో ఎంఈఓ ఎం.శ్రీనివాసరెడ్డితో కేక్ కట్ చేయించారు. పిల్లలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.

కొనకనమిట్ల: గొట్లగట్టు కేజీబీవీలో ప్రిన్సిపాల్ రాఘవ సురేఖ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

కంభం: స్థానిక నాయక్ వీధిలోని ఉర్దూ పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవంలో ఎంఈఓ పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ఉర్దూ ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు అందుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాహెరాబేగాన్ని అభినందించి సన్మానించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. పీఏసీ చైర్మన్ ఖాసింపీరా, ఉపాధ్యాయినులు రహమతున్నిసా, యాస్మీన్, పాల్గొన్నారు. మండలంలోని జంగంగుంట్లలో జరిగిన బాలలదినోత్సం కార్యక్రమంలో పాఠశాల పూర్వవిద్యార్థి నడికుట్టు విష్ణువర్ధన్‌రెడ్డి విద్యార్థులకు రూ.12 వేల విలువైన బహుమతులు అందజేశారు. పాఠశాల స్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహించి అన్ని తరగతుల్లో ఇద్దరు బాలికలు, ఇద్దరు బాలురుకు ప్రతి నెలా రెండు వందల చొప్పున మెరిట్ స్కాలర్‌షిప్ ఇచ్చేలా హామీ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయుడు గని వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పిచ్చిరెడ్డి, కాంతారావు నాయక్ పాల్గొన్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): బాలల దినోత్సవం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ ఎడమకంటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు చార్లెస్ సర్జన్, పోశం సుమలతా శ్రీకాంత్‌రెడ్డి, వలి, వెంకటేశ్వర్లు, నాయకులు విష్ణు, ఎంఈఓ సుబ్బయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పుల్లలచెరువు: మహనీయుల జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని కేజీబీవీ ప్రిన్స్‌పాల్ లిల్లీ ప్రకాశ్‌వాణి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కెజీబీవీ విద్యార్థులతో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ లిల్లీప్రకాశ్‌వాణి మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే సమాజంలో మంచిపౌరులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు.

బేస్తవారిపేట: మండలంలోని కొత్తపేట, బేస్తవారిపేట జిల్లా పరిషత్ హైస్కూల్స్‌లో మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాకమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

ఖాదీ పోటీల్లో పొదిలి విద్యార్థిని ప్రతిభ



ప్రసన్న లక్ష్మిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పొదిలి: జిల్లా స్థాయి ఖాదీ మహోత్సవ్ సందర్భంగా పొదిలి బాలికల ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని జి.ప్రసన్న లక్ష్మి ప్రతిభ కనబరిచింది. ఒంగోలులోని సెయింట్ థెరిసా పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఇంగ్లిష్ మీడియం విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన ప్రసన్న లక్ష్మి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించింది. విద్యార్థినితోపాటు గైడ్ టీచర్ కె.తులసిని ఎంఈఓ ఎం.శ్రీనివాసరెడ్డి, హెచ్‌ఎం కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయినులు మంగళవారం అభినందించారు.

జగనన్న ప్రగతి పథం పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం: వైఎస్సార్ సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో విజయవాడలో ఈనెల 18న నిర్వహించనున్న జగనన్న ప్రగతి పథం వాల్‌పోస్టర్‌ను ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి వారి నివాసాల్లో పార్టీ నాయకులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. జగనన్న పాలనలో రాష్ట్రం ముందుకు వెళ్తోందని, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో దేశంలోనే ఏపీ ఆదర్శంగా నిలిచిందని వారు పేర్కొన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యూత్ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ఎల్.శేఖర్, కొలగట్ల శివారెడ్డి, మందటి మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న జంకె వెంకటరెడ్డి

మార్కాపురం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

● సీసీ రోడ్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కేపీ



సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం: మార్కాపురం పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 12,13 బ్లాకుల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇప్పటికే పట్టణంలో పలు వార్డుల్లో వేగంగా అభివృద్ధి పనులు సాగుతున్నాయన్నారు. కొత్తగా సిమెంటు రోడ్ల నిర్మాణాలు కూడా పూర్తి కావస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, ఏఎంసీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు షెక్షావలి, కరీముల్లా, డీఈ సుబానీ, ఏఈ ఆదినారాయణ, వార్డు ఇన్‌చార్జి ఉత్తమ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ సర్వీసులపై దాడులు



మాట్లాడుతున్న విద్యుత్ విజిలెన్స్ అధికారులు

పుల్లలచెరువు: మండల కేంద్రం పుల్లలచెరువులో మంగళవారం విద్యుత్ విజిలెన్స్ ఈఈ వి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి అక్రమార్కులకు జరిమానాలు విధించినట్లుగా ఏఈ కిషోర్ తెలిపారు. పుల్లలచెరువు పరిధిలో విద్యుత్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి విద్యుత్ ఆక్రమాలకు, చౌర్యానికి పాల్పడిన వారిని గుర్తించి జరిమానాలు విధించినట్లు పేర్కొన్నారు. అనంతరం సబ్‌స్టేషన్‌లో విలేకరులతో ఈఈ మాట్లాడుతూ అదనపు లోడు వినియోగిస్తున్న 26 సర్వీసులకు రూ.97 వేలు, విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 77 మందికి రూ.3,13 వేలు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవరైనా విద్యుత్‌ను అక్రమంగా వినియోగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం అందజేస్తున్న రాయితీలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈఈ నాగేశ్వరరావు తెలిపారు. డీఈలు వి.శ్రీనివాసరావు, శేషగిరిరావు, సియానాయక్, ఎ.శ్రీనివాసరావు, ఏఈలు మౌలాలిఖాన్, బి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు



చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

మార్కాపురం: ఆధునిక దేవాలయాలైన గ్రంథాలయాలకు ప్రతి ఒక్కరూ వెళ్లి విజ్ఞానం పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. విజ్ఞానంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సాధనా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.మధుసూదన శాస్త్రి అధ్యక్షతన నిర్వహించిన సభలో మున్సిపల్ చైర్మన్ బాల మురళీకృష్ణ, ఎంపీపీ అరుణా చెంచిరెడ్డి, రిటైర్డు ఆర్జేడీ డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి, హెచ్‌ఎం చంద్రశేఖర్‌రెడ్డి, యజ్ఞోపవీతం పత్రిక ఎడిటర్ ఓపీ మల్లిక్, గ్రంథపాలకుడు గాయం వెంకటశివారెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

తర్లుపాడు: స్థానిక శాఖా గ్రంథాలయంలో కార్యక్రమానికి ఎంఈఓ-2 సుబ్బారావు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు. విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించినట్లు లైబ్రేరియన్ సుబ్బారెడ్డి తెలిపారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

పెద్దారవీడు: స్థానిక శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథపాలకుడు ఏర్వ వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. బాలల దినోత్సవం సందర్భంగా తొలుత మాజీ ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రంథాలయంలో ఉండే పత్రికలు, పుస్తకాలను చదివి మంచి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. సర్పంచ్ దుగ్గెం చెన్నమ్మ, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేకాధికారి పిభే, ప్రిన్సిపాల్ శ్రీదేవి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పూజలు



మార్కండేశ్వరస్వామి ఆలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు



కేతగుడిపిలోని కేదారేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

మార్కాపురం టౌన్/మార్కాపురం రూరల్/తర్లుపాడు: కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా మంగళవారం మార్కాపురం నియోజకవర్గంలోని శైవాలయాలు శివనామ స్మరణతో మారుమోగాయి. స్థానిక మార్కండేశ్వర స్వామి ఆలయానికి మహిళలు వేకువజామునే ఆలయాలకు చేరుకుని కార్తీక దీపాలు వెలిగించారు. మార్కాపురం రూరల్ మండలంలోని దరిమడుగు, గజ్జలకొండ, తిప్పాయిపాలెం, చింతగుంట్ల శివాలయాలకు భక్తులు బారులు దీరారు. తర్లుపాడు మండలంలోని కేతగుడిపిలో గంగాపార్వతీ సమేత కేథారేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజల్లో పాల్గొన్నారు.

కార్తీకమాసం ప్రారంభ పూజలు

గిద్దలూరు రూరల్: కార్తీక మాసం ప్రారంభోత్సవం సందర్భంగా పట్టణంలోని పాతాళనాగేశ్వరసామి ఆలయం, కొండపై శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఆలయం, రేడియో బావి సమీపంలోని అభయాంజనేయస్వామి, వీరన్నబావి సమీపం కాళికాంబఆలయంలో, ముండ్లపాడు భవాని శంకరస్వామి ఆలయం, కె.ఎస్.పల్లెలోని భీమలింగేశ్వరస్వామి ఆలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు.

అయ్యప్ప ఆలయంలో అన్నదానం

దర్శి: పట్టణంలోని శ్రీ హరి హరిసుత అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మంగళవారం నుంచి దీక్షా స్వాములందరికీ అన్నదానం ప్రారంభించారు. గురుస్వాములు కొండలు, మారం శివకోటిరెడ్డిలు ప్రత్యేక పూజలు చేసి అన్నదానం ప్రారంభించారు. సీఐ రామకోటయ్య, భక్తులు పాల్గొని అన్నదానంలో పాలు పంచుకున్నారు.

తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలి

అర్ధవీడు (కంభం) : గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీపీ వెంకట్రావు అధికారులను కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముందుగా రంగాపురం- అర్ధవీడు రోడ్డు మంజూరు, వెలిగొండ ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషను మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. అచ్చంపేట నుంచి హైదరాబాద్ బస్సును పునరుద్ధరించాలని కోరుతూ తీర్మానం చేశారు. ఎంపీడీఓ సయ్యద్ మస్తాన్‌వలి, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

పాముకాటుతో వ్యక్తి మృతి

దొనకొండ: మండలంలోని యర్రబాలెం గ్రామానికి చెందిన బత్తుల కొండయ్య (58) పాముకాటుతో మృతి చెందాడు. ఈ సంఘటన యర్రబాలెం పొలాల్లో మంగళవారం సాయంత్రం జరిగింది. వివరాలు.. గ్రామానికి చెందిన బత్తుల కొండయ్య తమ పొలంలో మిరపకు నీరు కడుతున్నాడు. ఆ సమయంలో వెనుక నుంచి వచ్చిన పాము అతడి కాలిపై కాటు వేసింది. వెంటనే ప్రథమ చికిత్స చేస్తుండగా మృతి చెందాడు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.